# ప్రజాజ్యోతి ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం | 3 | జూన్ | 2025 | పేజీలు: 4




అంబరాన్నంటిన
## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
అమరుల త్యాగాలు మరువలేనివి
జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల

3

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా తెలంగాణ
# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలలో ముందుకు దుసుకువెళుతుంది**

**ఆదిలాబాద్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మ ద్ షబ్బీర్ అలీ**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 2, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవా రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పి, ఇతర జి ల్లా కార్యాలయాల వద్ద జాతీ య పతాకాన్ని ఆవిష్కరించా రు. మండల కేంద్రాలలో, గ్రామీ ణ ప్రాంతాలలో సైతం ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, ఈ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం లో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదిలాబాద్ లో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సల హాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ హాజరై ముందుగా ఎన్టీ ఆర్ చౌక్ లోని అమరవీరుల స్థూపం, జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అ నంతరం ..మిగతా 2లో

### ఉట్నూర్‌లో అట్టహాసంగా
## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
**ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**ఖానాపూర్ జూన్ 2(ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గం లో 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఉట్నూర్ లోని క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించి ఐటిడిఏ కార్యాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఐటీడీఏ కార్యాలయంలో పిఓ కుష్బూ గుప్తా జాతీయ జెండాను ఆవిష్కరించి గత సంవత్సర కాలం నుంచి ఉట్నూరు ఐటిడిఏ పరిధిలో జరిగిన ప్రగతిని పీవో వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వేణుమా బొజ్జు పటేల్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు ఉద్యమకారులు, పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం అని, ప్రత్యేక రాష్ట్రం కొరకు అమరులైన విద్యార్థి అమరవీరులందరికీ జోహార్లు అర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడి 11 సంవత్సరాలు అయితుందని 10 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి కేవలం 16 నెలల్లోని జరిగిందని వివరించారు. నీళ్లు నిధులు నియామకాల కొరకే ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని గుర్తు చేశారు.



### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర
## ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రామకృష్ణాపూర్, జూన్ 2 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలో రాజీవ్ చౌక్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న మధురస్మృతులను గుర్తుతెచ్చుకుంటూ అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ రామాలయం అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం అమరుల ఆశయాలను నెరవేరుస్తూ, వారి అడుగుజాడల్లో నడుస్తూ నీళ్లు నిధులు నియామకల్లో జరిగిన అన్యాయలను సరిచేసుకుంటూ ముందుకు వెళుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పెట్టుబడులను పెంచుకుంటూ ..మిగతా 3లో






# వెస్టేజ్ 21వ అనివర్సరీ వేడుకలు

**కొమరం భీమ్ ఆసిఫాబాద్జిల్లా వాంకిడి, జూన్ 02( ప్రజాజ్యోతి)** వెస్టేజ్ కంపెనీ ప్రారంభించి 21 సంవత్సరాలు పూర్తి చేసుకుని 22వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా, ఆసిఫాబాద్ డీఎల్సిపి షాపులో కేక్ కట్ చేసి 21వ ఆనివర్సరీ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతదేశ కంపెనీ అయిన వెస్టేజ్ ప్రపంచంలోనే అతిపెద్ద డైరెక్ట్ సెల్లింగ్ కంపెనీగా మొదటి స్థానం సంపాదించింది. ఈ కంపెనీలో ఉత్పత్తి అయ్యే ప్రొడక్ట్స్ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. అదేవిధంగా వివిధ రకాల అనారోగ్య సమస్యల నుండి కాపాడబడుటకు వెస్టేజ్ హెల్త్ సప్లిమెంట్స్ చాలా దోహదపడుతున్నాయి. కావున ఇంత గొప్ప కంపెనీ 21 సంవత్సరాలుగా ప్రజల ఆరోగ్యాన్ని వ్యవసాయ రంగాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తూ ముందుకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ డి ఎల్ సి పి లో వెస్టేజ్ లీడర్స్ అంతా ఘనంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లూరి లోకేష్, దుర్గం లింగయ్య, శంకర్ పటేల్, మారుతి పటేల్ వేములవాడ రమేష్, తాళ్లపల్లి దివాకర్ గౌడ్, చిలుకూరి భాగ్యలక్ష్మి, నగరం పద్మ, బానేశ్వరి, జంగు, తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి...

కలెక్టరేట్ ఆవరణ లో అమరవీరుల స్థూపం వద్ద ని వాళు లర్పించి, జాతీయ పతా కాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమ లు చేస్తున్న అభివృద్ధి కార్యక్ర మాలు, సాధించిన ప్రగతి గు రించి తన ప్రసంగం ద్వారా వివరించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అద నపు కలెక్టర్ శ్యామలా దేవి, శాసన సభ్యులు పాయల్ శం కర్, అటవీ శాఖ అధికారి ప్ర శాంత్ బాజీరావ్ పాటిల్, మా ర్కెట్ చైర్మన్ , వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు నాణ్యమై న విత్తనాలను పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్ర భుత్వ సలహాదారులు మాట్లా డుతూ అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధిం చుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నదని అ న్నారు. రాష్ట్ర అవతరణ దినో త్సవ వేడుకల స్ఫూర్తితో తెలం గాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు. సీఎం రేవం త్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అ న్ని రంగాల్లో పురోగతి సాధి స్తుందని ఆయన పేర్కొన్నారు. నర్నూర్ అస్పిరేషనల్ బ్లాక్ లో అత్యుత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులకు ప్రశంస పత్రాలు అందజేశారు.

# రాష్ట్ర సాధనలో సింగరేణి ఉద్యోగుల పాత్ర కీలకమైనది





## ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్

**రామకృష్ణాపూర్, జూన్ 2, ( ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధనకై సకలజనుల సమ్మెలో పాల్గొని రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన సింగరేణి ఉద్యోగుల పాత్ర కీలకమైనదని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మందమర్రి, రామకృష్ణపూర్ ఏరియాలో జిఎం జి దేవేందర్ ఠాగూర్ స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, రామాలయం వద్ద తెలంగాణ అమరవీరుల స్తూపనికి నివాళు లర్పించారు. అనంతరం జీఎం కార్యాలయంలో, సింగరేణి హైస్కూల్ గ్రౌండ్ లో జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రొఫెసర్ జయశంకర్, అమరవీల స్థూపం, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు, అధికారులకు, ఉద్యోగులకు, సింగరేణి ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికి 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్ని ప్రాణాల త్యాగల ఫలితమే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు గడిచిందని ఈ కాలంలో సింగరేణి సంస్థ ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. సింగరేణి ఉద్యోగులకు మరింత ఉత్సాహంతో సంస్థ యొక్క అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రెటరీ అక్బర్ అలీ, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఐఇడి రాజన్న, సివిల్ ఎస్ ఈ రాము, డివైపిఎం ఎం.డి ఆసిఫ్, రెస్క్యూ ఇంచార్జ్ రామ్మోహన్ పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





**బెల్లంపల్లి, జూన్ 02(ప్రజాజ్యోతి)** తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం , కాంగ్రెస్ పార్టీ కార్యాలయలలో జెండా ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి..అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్,సూరిబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు, పాత్రికేయులు

**బెల్లంపల్లి,జూన్ 02(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలంలో ఐబీ సురభి గార్డెన్ ఫంక్షన్ హాల్ బాల కృష్ణ పెళ్లి వేడుకలో పాల్గొన్న తాండూర్ ఐబీ ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రంగ సాగర్, ప్రధాన కార్యదర్శి ఫెరోజ్, క్యాష్యర్ శివ శంకర్, నాయకులు పాల్గొన్నారు.



## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రామకృష్ణాపూర్, జూన్ 2, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని రామకృష్ణాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగయ్య అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకల మీద మొదలుపెట్టిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పాలకులు అభివృద్ధి చేయలేకపోయారని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న కూడా అమరవీరుల ఆకాంక్షలు నెరవేయడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌల్, నక్క వెంకటస్వామి, నాయకులు గోపి సారయ్య, మారేపల్లి రవి, మామిడి గోపి, గోమాస మల్లేష్, మాదాసు శంకర్, చిరంజీవి, ఈగూడ మొండి, పోతర్ల రాములు, దుర్గం దేవదాసు, గుడిసెల గురువయ్య, కడగాని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# 5వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్ష

### ఆదిమ గిరిజనుల పై అటవీశాఖ అధికారుల వేధింపుల పరిష్కారానికై రిలే నిరాహార దీక్షలు

### తమ న్యాయమైన 11 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరిన ఆదివాసీలు

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 02 ప్రజా జ్యోతి** కొమురం భీం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆదిమా గిరిజనులపై అడవి శాఖ అధికారుల వేధింపుల పరిష్కారానికై చేపట్టిన రిలే నిరాహార దీక్ష 5వ రోజుకు చేరుకుంది సందర్భంగా ఆదివాసి గిరిజన రాష్ట్ర నాయకులు బుర్స పోచయ్య మాట్లాడుతూ తాము సాగు చేస్తున్న పోడు భూములపై అడవి శాఖ అధికారుల దౌర్జన్యాలు నిలిపివేస్తూ తమ న్యాయమైన డిమాండ్లను అడవి ప్రాంతంలో ఉన్న ఆదివాసి గుడాలకు రహదారి నిర్మాణం కోసం అటవీ శాఖ అధికారులు అనుమతులు ఇవ్వాలి ఆదివాసి ప్రాంతంలో ఇందిరమ్మ ఇండ్లు అంగన్వాడి సెంటర్ పాఠశాలల నిర్మాణం కోసం అటవీ శాఖ అధికారులు అనుమతులు ఇవ్వాలి 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతం అంతా కూడా అటవీ భూ భాగంలో విస్తరించి ఉంది ఈ ప్రాంతంలో గత ప్రభుత్వాలు రెవెన్యూ పట్టాలు అసైన్మెంట్ పట్టాలు ఇవ్వడం జరిగింది నేడు ఈ భూములు అన్ని అడవి రెవెన్యూ వివాదంలో పార్ట్ వీ లో చేరడంతో రైతులు ప్రభుత్వ లబ్ధికి దూరంగా ఉన్నారు ఈ ప్రాంతంలో ఈ భూములన్నింటికీ పరిష్కారం చేసేలా రెవెన్యూ అడవి శాఖ లా జాయింట్ సర్వే నిర్వహించి అటవీ రెవెన్యూ భూముల వివాదాలకు పరిష్కారం చూపాలి అటవీ హక్కు పత్రాలు వచ్చిన భూములు అన్యకాంతం కాకుండా భూ యజమానుల వివరాలు భూముల వివరాలు క్లైమ్ నెంబర్లు భూభారతి పోర్టల్ లో ప్రత్యేక కాలంలో నమోదు చేసి హక్కు పత్రాలు వచ్చిన రైతులకు ప్రభుత్వం నుండి లబ్ది బ్యాంకుల నుండి రుణాలు వచ్చేలా చూడాలి అటవీ హక్కు పత్రాలు కలిగిన రైతులపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలి పోడు భూములకు హక్కు పత్రాలు కలిగిన గిరిజన రైతుల భూముల్లో ఎలాంటి షరతులు లేకుండా విద్యుత్ సరఫరా కల్పించి గిరి వికాస్ పథకం ద్వారా బోర్లు బావులు వేయించాలి పోటు భూముల రైతులు చనిపోయిన తర్వాత వారసులకు ఇబ్బందులు లేకుండా వారసత్వ పట్టాలు మంజూరు చేయాలి పోడు పట్టాలకు క్రాప్ లోన్ ఇవ్వాలి ఆదివాసులు సాగు చేస్తున్న అటవీ భూములకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఆదివాసులకు హక్కు పత్రాలు జారీ చేయాలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్ట్ అధికారులు ఆదివాసులు సాగు చేస్తున్న అటవీ భూముల్లో చెట్లు నాటడం ట్రెంచులు తవ్వడం వెంటనే నిలిపివేయాలి గిరి జలప్రభ పథకం ద్వారా మంజూరైన బోరుబావులకు ఫారెస్ట్ అధికారులు ఎలాంటి షరతులు లేకుండా బోరు బావులు వేయడానికి ఆదివాసులకు అనుమతులు ఇవ్వాలని తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో పెందూరు సుధాకర్ కురిసింగ మూతిరామ్ ఆత్రం తెలంగ్ రావు పరసాకే కేశవరం టేకం గంగారం అడ తాను మడవే నర్సింగారావు ఆత్రం రాజు మడావె శ్రీనివాస్ ఆదివాసి గిరిజనులు తదితరులు పాల్గొన్నారు



# జైనూర్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జైనూర్, జూన్ 2 (ప్రజా జ్యోతి)** కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ 11వ వార్షిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయంలో పాఠశాలల్లో ప్రవేట్ సంస్థలలో జాతీయ జెండాల ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఆడ బిర్షావ్, ఎంపీడీవో కార్యాలయంలో సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమె త విశ్వనాథ్ రావు, సహకార సంఘంలో చైర్మన్ కొడప హన్ను పటేల్, వ్యవసాయ కార్యాలయంలో ఏ డి ఏ వెంకట్ ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు కొడప మోతుబాయి, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ నాగర్ గోంజ్ అశోక్, జైనూర్ మేజర్ గ్రామపంచాయతీలో ఇన్చార్జిఈఓ పురుషంగ ఆనందరావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు అధ్యక్షులు అబ్దుల్ ముఖి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు ఇంతియాజ్ లాల, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపివో ఇందిరా పోలీస్స్టేషన్లో సీఐ రమేష్, ఎస్సై రవికుమార్, ఎమ్మెల్సీ జడ్పీ పాఠశాలలో ఎంఈఓ మధుకర్ జాదవ్, సహకార బ్యాంకు లో మేనేజర్ సత్య శివాలిని, జైనూర్, రాసిమెట్ట, పోచ్చం లొద్ది, పానపటార్ అశ్రమున్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పార్వతి అనిత, భీంరావ్,దారసింగ్, మాజీ ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్, మాజీ వైస్ ఎంపీపీలు చిర్లే లక్ష్మణ్ యాదవ్, రషీద్, కోఆప్షన్ సభ్యులు అఫ్రోజ్ ఖాన్, సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షులు మడావి భీమ్రావు, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ఈజిఎస్ ఏపీవో నగేష్, ఏపీఎం రాజకుమార్, సూపర్డెంట్ శ్రీనివాస్,ఎంపీ ఓ మోహన్, టైపిస్ట్ గౌతమ్, బి ఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు అత్రం శంకర్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పెందుర్ ప్రకాష్ ,కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు మేస్రం అంబాజీరావు, కోట్నాక్ దౌలత్ రావు, వాసి0,దత్తు, ప్రభుత్వ ఉద్యోగులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మొదటి పేజీ తరువాయి...

2040 నాటికి వన్ ట్రిలియన్ జెడ్పిని పెంచుకోవాలని ఆశయంతో ముందుకు సాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగ అవకాశాలు మెరుగయ్యాయని అవినీతికి చోటు లేదని, నియామకల్లో స్పష్టమైన నిర్దిష్ట ప్రణాళికతో నోటిఫికేషన్ ఇస్తుందని పేర్కొన్నారు. యువతకు రాజకీయ వికాసం పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ జంగం కళ, మాజీ వైస్ చైర్పర్సన్ ఆత్రం విద్యాసాగర్ రెడ్డి, నాయకులు గాండ్ల సమ్మయ్య, యాకుబ్ ఆలీ, ది కొండ శ్యామ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎర్రబెల్లి రాజేష్, గోపు రాజం, మేట్ట సుధాకర్, గోపతి బానేష్, ఉప్పులేటి సురేష్, వీరస్వామి, గండి కుమార్ గౌడ్, నాగులు, పందిరి లింగయ్య, బత్తుల శీను, బండారి నాగేష్, బైర మల్లేశం, సంఘ రవి, బాలకృష్ణ, గోమాస శేఖర్, మాస్కం సంపత్, రోడ్డ రమేష్, మల్లేష్,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, మండల వైస్ ప్రెసిడెంట్ బోనగిరి రవీందర్, సోషల్ మీడియా భాస్కర్, రామ్ సాయి, నవీన్, రాజ్ కుమార్, ప్రసాద్, మహిళా నాయకురాలు పుష్ప, సునీత, దీప, రాజేశ్వరి, శారద కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### అమరుల త్యాగాలు మరువలేనివి.. జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్2 ( ప్రజాజ్యోతి )** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ,జిల్లా పోలీస్ కార్యాలయంలో, సాయుధధళ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కారం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ క్యాంప్ కార్యాలయం లో ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ జిల్లా పోలీసులకు, ప్రజలకు, అధికారులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఎంతో మంది అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుటకు పోలీస్ శాఖ పై గురుతర బాధ్యత ఉందని ,అందుకు పోలీస్ సిబ్బంది మరింత బాధ్యతతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ధనిక, పేద తేడాలు లేకుండా ఒకే రకమైన సేవలు అందించాలని సూచిస్తూ అందుకు ప్రతి ఒక సిబ్బంది బాధ్యతతో పని చేసి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 17 మంది పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ చొరవతో సేవా పథకాలు లభించాయి. ఉత్తమ సేవా పతకం కు ఎంపిక కాగా మిగిలిన 16 మందికి సేవా పతకానికి ఎంపికఅయ్యారని తెలియచేశారు. సేవా పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులను నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి జానకి షర్మిల అభినందించారు. నిబద్ధతతో బాధ్యతలు చేపట్టే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి ఏవో యూనస్ అలీ, ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి,ప్రవీణ్ కుమార్,ఎం.క్రిష్ణ, సమ్మయ్య, ఆర్ఐ లు రామ్ నిరంజన్, శేఖర్, రామ క్రిష్ణ, ఎస్సై లు, ఆర్.ఎస్సై లు, పోలీసు సిబ్బంది,డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రహదారిపైన ఉన్న హరిత హార చెట్లు కొట్టివేత

**లక్ష్మణ చాంద, జూన్ 2 (ప్రజా జ్యోతి)** మండలంలోని చామనపల్లి, లక్ష్మణ చాంద రహదారిపై ఇరువైపులా ఉన్న హరిత హారంలో భాగంగా నాటిన మొక్కలను కొట్టివేసి నందుకు స్థానిక ఎంపీడీవో రాథోడ్ రాధ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సోమవారం రోజున సంఘటన స్థలానికి చేరుకొని కొట్టి పడేసిన చెట్లను పరిశీలించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు నివేదిక పంపామని ఎంపీడీవో తెలిపారు. విషయాన్ని తెలుసుకున్న పోలీస్ అధికారులు వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మండలంలో ఎక్కడ కూడా ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే క్రింది స్థాయి అధికారులకు గ్రామాల ప్రజలకు తెలియ పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాకేష్, గ్రామపంచాయతీ సిబ్బంది అక్బర్ ఉన్నారు.

## తహసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాలలో అవతరణ దినోత్సవ వేడుకలు

**లక్ష్మణచాంద, జూన్ 2 (ప్రజా జ్యోతి)** మండలంలోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల లో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసిల్దార్ సరిత మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 11 ఏళ్లు నిండాయని ఈ విశిష్టత సందర్భంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు వచ్చిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పాత్రికేయులకు గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధా రాథో జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో బలిదానాలు, ఎన్నో ఆత్మ త్యాగాల తో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వచ్చిన వారందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆవిర్భావ వేడుకలు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వ హించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు అడ్వాల రమేష్, తాజా మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఓస రాజేశ్వర్, తాజా మాజీ సర్పంచు సురకంటి ముత్యంరెడ్డి, వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాత్రికేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్ష్మణచాంద గ్రామంలో సరికొత్త మహేంద్ర అశ్వద్ధామ ట్రాక్టర్ ర్యాలీ ప్రారంభం

**లక్ష్మణ చాంద, జూన్ 2 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో సోమవారం రోజున సరికొత్త అశ్వద్ధామ ఫోర్ వీల్ డ్రైవ్ మహేంద్ర ట్రాక్టర్ ర్యాలీని తాజా మాజీ సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి పూజా కార్యక్రమాలను నిర్వహించి జెండా ఊపి ప్రారంభించారు. ముత్యం రెడ్డి మాట్లాడుతు సరికొత్త మోడల్ ట్రాక్టర్ అశ్వద్ధామ రైతుల కోసం మార్కెట్లోకి రావడం జరిగిందని అన్నారు. రైతులకు వ్యవసాయ పనులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ట్రాక్టర్ షోరూమ్ యాజమాన్యం సభ్యులు ఈ ట్రాక్టర్ వలన కలిగే లాభాలను రైతులకు వివరించారు. అనంతరం నూతన ట్రాక్టర్ తో గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ షోరూమ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## లక్ష్మణచాంద పోలీస్ స్టేషన్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**లక్ష్మణ చాంద, జూన్ 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం రోజున ఘనంగా జరుపుకున్నారు. ఎస్సై జి. శ్రీనివాస్ మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎస్సై మాట్లాడుతు ఎన్నో పోరాటాలు, ఎన్నో బలిదానాలు, ఎన్నో ఆత్మ త్యాగాలతో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. అటువంటి మహనీయుల త్యాగాలు మరువ లేనివని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 11 సంవత్సరాలు నిండాయని ఈ విశిష్టత సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జరుపు కుంటున్నామన్నారు ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన పోలీస్ సిబ్బందికి, పాత్రికేయులకు, గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

# హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకలు



## పాల్గొన్న మాజీ మంత్రి ఐకే రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్2 ,( ప్రజాజ్యోతి ).** తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లో జరిగిన వేడుకలలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొన్నారు. సోమవారం తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన హైదరాబాద్ గాంధీ భవన్ లో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేసి, తెలంగాణా అమర వీరులకు, మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, అమీర్ అలీఖాన్, మాజీ ఎంపీ లు అంజన్ కుమార్ యాదవ్, వి.హనుమంతరావు, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ లు నూతి శ్రీకాంత్, మెట్టు సాయి కుమార్, అజ్మత్, కొత్వాల్, తహర్ బీన్ అహ్మదాని తదితరులు పాల్గొన్నారు.






## రెగ్యులర్ అధికారులను నియమించాలి

### విద్యా సంవత్సరం ప్రారంభం కి ముందే రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారిని నియమించాలి

### విద్యాశాఖ అధికారిని నియమించకపోతే జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తాం

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 02 ప్రజా జ్యోతి** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో వివిధ ప్రభుత్వ శాఖలలో రెగ్యులర్ అధికారులు లేక అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి ( డి ఈ ఓ )మైనార్టీ గురుకుల జిల్లా అధికారి,( డి ఎం డబ్ల్యూ ఓ )జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ( డి బి సి డబ్ల్యూ ఓ )జిల్లా ఉపాధి కల్పనాధికారి జిల్లా క్రీడా అధికారి( డి ఎస్ ఓ )జిల్లా ఇంటర్మీడియట్ అధికారి(డీఈఓ ) ఇలా అనేకంగా జిల్లా పోస్టులు ఖాళీలు ఉన్నాయి అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అందరు ఇన్చార్జిలతో కొనసాగుతున్నారు దీని ద్వారా జిల్లా యంత్రాంగం ఇంచార్జ్ పాలన ఉండడం ద్వారా ఆ శాఖలలో కావలసిన పనులు జరగడం లేదు ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి మంచిర్యాల జిల్లా నుంచి ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నారు, విద్యార్థుల పట్ల పర్యవేక్షణ చేయడానికి అధికారి లేకపోవడంతో జిల్లాల విద్యా వ్యవస్థ గాడి తప్పుతుంది ఇంకా కొన్ని శాఖలలో ఇన్చార్జి వ్యవస్థ ఉండడం ద్వారా ఆ ప్రభుత్వ శాఖ కుంట్టుబడిపోతుంది అందుకని జిల్లా ఇన్చార్జి మంత్రి స్పందించి రెగ్యులర్ అధికారులని నియమించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాక్య డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారి( డి ఈ ఓ ను ) నియమించాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను కలుపుకొని విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు వివిధ శాఖల్లో ఇన్చార్జి గా కొనసాగుతున్న అధికారులని వారి యొక్క సొంత శాఖలకు పంపించి రెగ్యులర్ అధికారులని నియమించాలని కోరారు కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్ గొడిసెల కార్తీక్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి శ్రావణి దుర్గం నిఖిల్ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు కుందూరపు మంజుల తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రామకృష్ణాపూర్, జూన్ 2, ( ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామిడి కుమార్ లు జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆసాల రాజన్న, అలుగుల సత్తయ్య, జక్కనబోయిన కుమార్, ఆత్మకూరు మహేందర్, కోల శ్రీనివాస్, అర్నే సతీష్, మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, అనిల్ రావు, అలుగుల శ్రీలత, జిలకర మహేష్, పారుపల్లి తిరుపతి, యువ నాయకులు రామిడి లక్ష్మీకాంత్, చంద్ర కిరణ్, గోనె రాజేందర్, ఉప్పరి చంద్రమౌళి, కలీం, పిల్లి సతీష్, మీనయ్య, మని, రవి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

**లక్ష్మణ చాంద, జూన్ 2 (ప్రజా జ్యోతి)** నేటి నుంచి గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ సరిత తెలిపారు. ఈనెల 3న పార్ పెల్లి, కనకాపూర్ 4న ధర్మారం, వడ్యాల్, 5న పీచర, నర్సాపూర్ (డబ్ల్యూ) 6న మల్లాపూర్, బోరిగాం,9న ము ని పెల్లి, న్యూ కంజర్, 10న చా మన్ పెల్లి, బాబా పూర్, 11న చింతల్ చాంద, పొట్ట పెల్లి,(కే)12న తిర్ పెల్లి, లక్ష్మణ చాంద,13న మాచాపూర్, రాచాపూర్ గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో సదస్సులు ఉంటాయని తెలిపారు.